TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 223 | శనివారం 19-04-2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# హైదరాబాద్ అభివృద్ధికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా: సీఎం రేవంత్‌రెడ్డి

జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టోక్యోలో నిర్వహించిన ఇండియా-జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో పాల్గొన్నారు.



- జపాన్ లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలతో తెలంగాణ ప్రభుత్వ బృందం సమావేశం.
- సీఎం రేవంత్ జపాన్ పారిశ్రామికవేత్తలను తెలంగాణలో పెట్టుబడులు పెట్టమని ఆహ్వానించారు.
- పెట్టుబడులకు ఆసక్తికర రంగాలు
- లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్
- ఈవీ, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్
- ఫ్యూచర్ సిటీ, మూసీ రివైవల్ ప్రాజెక్టులపై వీడియో ప్రజంటేషన్

మిగతా 2లో

బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు..

# నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం



- సమావేశం హైదరాబాద్ ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగింది.
- పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నిర్వహించబడింది.
- సభ విజయవంతంగా నిర్వహించేందుకు మహిళా నేతల పాత్రపై ప్రత్యేకంగా చర్చ జరిగింది.
- మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, వ్యూహాలు, కార్యాచరణపై కేసీఆర్ సూచనలు చేశారు.

హైదరాబాద్ : ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, పేజి 2లో

## ట్రైన్‌లో అత్యాచారం ఘటన అంతా..ఉత్తిదే యువతి నాటకం నడిపినట్లు గుర్తించిన పోలీసులు




మిగతా 2లో

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ట్రైన్‌లో అత్యాచారయత్నం ఘటన కేసు ఇప్పుడు సంచలన మలుపు తిరిగింది. యువతి పై జరిగినదన్న అత్యాచారం అబద్ధంగా తేలింది. ఈ కేసులో రైల్వే పోలీసులు చేపట్టిన లోతైన దర్యాప్తులో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

## చేసిన తప్పులను గత పాలకులు ఇప్పటికీ గ్రహించట్లేదు

- రైతులు కోల్పోయిన భూములు తిరిగి వారికి రావడం లక్ష్యం.
- పేదల కన్నీటిని తుడిచేందుకు ఈ చట్టం తీసుకొచ్చామన్నారు.
- గత పాలకులు చేసిన తప్పులు ఇప్పటికీ అర్థం చేసుకోలేదని




గత పాలకులు 'ధరణి' పేరిట ఇష్టానుసారం రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు.

వెంకటాపూర్: గతంలో ధరణి పేరిట ఇష్టానుసారం రిజిస్ట్రేషన్లు చేశారని తెలంగాణ మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , కొండా సురేఖ , సీతక్క అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్‌లో నిర్వహించిన 'భూ భారతి' రెవెన్యూ సదస్సులో వారు మాట్లాడారు. రైతులను మోసం చేయడమే లక్ష్యంగా గతంలో 'ధరణి' తీసుకువచ్చారని ఆరోపించారు. ఎన్నికల ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామన్నారు. పేజి 2లో

# మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బిఆర్ఎస్

మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా

ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి




ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ- చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. పేజి 2లో

## మరోసారి పోలీసుల విచారణకు హాజరైన భారాస నేత క్రిశాంక్

భారాస నేత మన్నె క్రిశాంక్ మరోసారి పోలీసుల విచారణకు హాజరయ్యారు.




మిగతా 2లో

## కంచ గచ్చిబౌలి భూములపై వెంటనే విచారణ చేపట్టాలి



మిగతా 2లో

ప్రధాని నరేంద్రమోదీ కి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు.

## రజాకార్ల గురించి ఇంకెన్నాళ్లు మాట్లాడతారు?




- భాజపా నేతలు ఇంకెన్నాళ్లు రజాకార్ల గురించి మాట్లాడతారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మండిపడ్డారు.

మిగతా 2లో

## సైబర్ క్రైం పోలీసులకు బిఆర్ఎస్ వాళ్లే కనిపిస్తున్నారు..! : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ : సైబర్ క్రైం పోలీసులపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. అధికార పార్టీకి పోలీసులు వత్తాసు పలుకుతూ.. ప్రతిపక్ష పార్టీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

మిగతా 2లో




## తెలంగాణలో పెరుగనున్న ఉష్ణోగ్రతలు.. మరో మూడురోజులు ఈ జిల్లాల్లో వానలు..!

- తెలంగాణలో భిన్న వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఓ వైపు ఎండలు దంచికొడుతున్నాయి.
- మరో వైపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి.



మిగతా 2లో

## ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసుల ప్రత్యేక తనిఖీలు





**జగిత్యాల (మన వెలుగు) ఏప్రిల్ 18 :**
శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు ప్రధాన ప్రాధాన్యత ఇస్తూ జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలో అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకూ ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది.రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చు అని జిల్లా ఎస్పి గారి ఆలోచన మేరకు జగిత్యాల పట్టణం లోని ప్రదాన కూడలు,బస్ స్టాండ్,చౌరస్తాల్లో, రహదారి పాయింట్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిషేధిత మత్తుపదార్థాలు, ఇతర చట్టవిరుద్ధ వస్తువులను గుర్తించేందుకు శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ స్క్వాడ్లతో , బాంబ్ స్క్వాడ్ సిబ్బందితో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశం:నేరాలు నివారించడం,నిషేధిత మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణా నిరోధించడం,చట్టవిరుద్ధ చర్యలపై పటిష్ట నిఘా పెట్టడం మరియు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచి వారి వివరాలను అడగడం జరిగింది. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కి సమాచారం అందించాలని సూచించారు.సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అదికారులు కోరారు.

## ఆకుల మానసను శాలువాతో సత్కరించిన ప్రసన్న హరికృష్ణ



**మెట్ పల్లి టౌన్ (మన వెలుగు) ఏప్రిల్ 18 :**
ఇటీవలే మెట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధిగా ఎన్నికైన ఆకుల మానసను శుక్రవారం ప్రసన్న హరికృష్ణ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఐక్యుమెంట్స్ యాసిన్, లింగంపల్లి సంజీవ్, ఆకుల ప్రవీణ్ ,కుశల్ ,గంగాధర్, ప్రవీణ్ ,రాజు, గాదె నర్సింగరావు, చౌడల కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పరీక్షలు విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 18 :**




మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని అదే విధంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన ఎస్ఆర్ విద్యాసంస్థల నిజామాబాద్ జోనల్ ఇన్చార్జ్ శ్రీకాంత్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ అధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 6 సెంటర్ లు 900 మంది విద్యార్థులు కు నిర్వహించిన మోడల్ ఎప్ సెట్ - నీట్ పరీక్ష పత్రాన్ని కంటేశ్వర్ లోని ఎస్ఆర్ (ఎంఎస్ఆర్) క్యాంపస్ లో శుక్రవారం ఎస్ఆర్ నిజామాబాద్ జోనల్ ఇంచార్జ్ శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఎఫ్ సెట్ పరీక్షలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మోడల్ ఎఫ్ సెట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నిర్వహించే పరీక్షలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు సమయం వృధా కాకుండా పరీక్ష ఎలా రాయాలా అనేది కూడా చాలా ఉపయోగమని వీటన్నిటికైనా ఒక అవగాహన కల్పించేందుకు ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన మోడల్ ఎంసెట్ ఎంతో ఉపయోగమన్నా రు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు సుధాకర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి,రఘురాం, ఎస్ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ మహిపాల్ రెడ్డి,ఏఐఎస్ఎఫ్ నాయకులు కుషాల్, వంశీ ,కార్తీక్ ,శిరీష ,నరేష్,శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి పోలీసుల విచారణకు హాజరైన భారాస నేత క్రిశాంక్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: భారాస నేత మన్నె క్రిశాంక్ మరోసారి పోలీసుల విచారణకు హాజరయ్యారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై ఆయన్ను పోలీసులు విచారిస్తున్నారు. గచ్చిబౌలి పీఎస్‌లో క్రిశాంక్ విచారణ కొనసాగుతోంది. ఫేక్ వీడియోలు వైరల్ చేశారనే ఆరోపణలతో ఆయనపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇప్పటికే పలుమార్లు విచారణకు హాజరైన క్రిశాంక్.. తాజాగా మరోసారి వచ్చారు.

**బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు..**

## నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం

మొదటిపేజీ తరువాయి
వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైం పోలీసులకు బీఆర్ఎస్ వాళ్లే కనిపిస్తున్నారు..! : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

మొదటిపేజీ తరువాయి
DGP గారు.. సైబర్ నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లను పట్టుకోవడానికి అహోరాత్రులు సైబర్ పెట్రోలింగ్ చేస్తున్న మన సైబర్ క్రైం పోలీసులకు.. ఎందుకో ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ వాళ్లే కనిపిస్తున్నారు! ఈ రోజు ఎక్స్ వేదికగా మీకు అఫీషియల్‌గానే.. తెలంగాణ గళం మార్ఫింగ్ చేసి.. ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్టు చేసిన ఫొటోలను పంపిస్తున్నా.. ఇది ముమ్మాటికీ తెలంగాణ కాంగ్రెస్ కుట్ర అని నా అనుమానం అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.
ఈ దుశ్చర్య వల్ల రాష్ట్ర వ్యాప్తంగా హింస చెలరేగే ప్రమాదం ఉంది. ఇది 196, 197, 351, 352, 353 బీఎన్ఎస్ కింద నేరం.
లీగల్ ఒపీనియన్ అని తాత్సారం చేయకుండా సుమోటోగా కేసు నమోదు చేసి నిందితులను పట్టుకుని మాకిచ్చినట్లుగానే వాళ్లకు కూడా Orwellian and Draconian నోటీసులు ఇస్తారని ఆశిస్తున్నాను. దీనికి సంబంధించిన లింకులు కూడా పంపుతున్నానని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## తెలంగాణలో పెరుగనున్న ఉష్ణోగత్రలు.. మరో మూడురోజులు ఈ జిల్లాల్లో వానలు..!

మొదటిపేజీ తరువాయి
తెలంగాణలో భిన్న వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఓ వైపు ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే ఎండలు మండుతుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాగల మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. మరో వైపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే మూడురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది.
శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలో వానలు పడుతాయని చెప్పింది. శనివారం నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఆదివారం రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## కంచ గచ్చిబౌలి భూములపై వెంటనే విచారణ చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ప్రధాని నరేంద్రమోదీ కి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రధానిగా పర్యావరణంపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయమిదన్నారు. ఈ మేరకు 'ఎక్స్' ద్వారా ప్రధానిని ఆయన కోరారు.
"కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టాలి. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలి. దీనిపై ప్రధాని వ్యాఖ్యలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలి. కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10వేల కోట్ల ఆర్థిక మోసం. దీనిపై ఇప్పటికే దర్యాప్తు సంస్థలకు ఆధారాలతో సహా తెలిపాం. ఆర్థిక అవకతవకల అంశాన్ని కేంద్ర సాధికార కమిటీ నిర్ధరించింది. స్వతంత్ర విచారణ చేయాలని సూచించింది. దీనిపై వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి" అని కేటీఆర్ కోరారు.

## హైదరాబాద్ అభివృద్ధికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
టోక్యో: జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టోక్యోలో నిర్వహించిన ఇండియా-జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో పాల్గొన్నారు. జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో రాష్ట్ర బృందం సమావేశమైంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు అనుకూలతలను వివరించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈవీ, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం ప్రచార వీడియోలను రేవంత్ బృందం ప్రదర్శించింది. హైదరాబాద్ అభివృద్ధికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నానని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. భారత్, జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్ నిర్మిద్దామని పిలుపునిచ్చారు.
హైదరాబాద్‌లో భారీ స్థాయిలో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం
జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు.
"రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన

## చేసిన తప్పులను గత పాలకులు ఇప్పటికీ గ్రహించట్లేదు

మొదటిపేజీ తరువాయి
"రైతులు కోల్పోయిన భూములు వారికే చెందాలనే లక్ష్యంతో కొత్త చట్టం తెచ్చాం. గతంలో ధరణి ద్వారా ఏ ఒక్కరికీ న్యాయం జరగలేదు. భూ భారతి చట్టాన్ని దళారులు భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వం చట్టం చేస్తుందే తప్ప.. అమలు బాధ్యత అధికారులదే. రైతులను ఇబ్బంది పెట్టకుండా అధికారులు సేవలందించాలి. అన్నదాతలు, ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తిరిగి తెచ్చుకున్నారు. పేదల కన్నీటిని తుడిచేందుకు భూ భారతిని తీసుకువచ్చాం. గతంలో ధరణి గురించి రెవెన్యూ సదస్సు ఎక్కడైనా పెట్టారా? చేసిన తప్పులను గత పాలకులు ఇప్పటికీ గ్రహించట్లేదు. ధరణి చట్టంలో సాదా బైనామాల అంశాన్ని ఎత్తేశారు. భూ సమస్యలకు సంబంధించి 9.24 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ప్రజల న్యాయమైన సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తాం" అని మంత్రులు తెలిపారు.

## రజాకార్ల గురించి ఇంకెన్నాళ్లు మాట్లాడతారు?

మొదటిపేజీ తరువాయి
భాజపా నేతలు ఇంకెన్నాళ్లు రజాకార్ల గురించి మాట్లాడతారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మండిపడ్డారు. వాళ్లు మతం గురించి తప్ప.. అభివృద్ధి గురించి ఎప్పుడైనా మాట్లాడారా? అని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ భాజపా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
"భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఇస్తున్నారా? కులం, మతం పేరుతో రాజకీయాలు తప్ప.. భాజపాకి అభివృద్ధి పట్టదు. మతం పేరుతో చేసే రాజకీయాలకు కాలం చెల్లింది. మూసీ పునరుజ్జీవం విషయంలో భాజపాకి స్పష్టత లేదు. భాజపా నేతలకు రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలనే సోయి లేదు. మెట్రో విస్తీర్ణంలో హైదరాబాద్ రెండో స్థానం నుంచి తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రో రెండో దశకు కేంద్రం అనుమతి, నిధులు తీసుకురావాలనే ఆలోచన లేదు"అని మహేశ్‌గౌడ్ విమర్శించారు.

## మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి
రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ- చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒకే తానుముక్కలుగా కలిసి పని చేస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు. ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ- చేస్తోందని చెప్పారు. మాకు గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని.. హైదరాబాద్‌ను రక్షించడం కూడా ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మతోన్మాదం, గూండాయిజాన్ని ఎదుర్కొంటూ బీజేపీ ధర్మయుద్ధం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైటెక్ సిటీ-లో రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేశారు. కానీ అభివృద్ధి పేరు చెప్పి ఎక్కడైతే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువ ఉందో అక్కడే పనులు జరిగాయని ఆరోపించారు. ఇరు-కై-న రోడ్లు సైతం నిర్మించారన్నారు. జీహెచ్ఎంసీ స్థితి దారుణంగా మారిందని.. వీధిలైట్లు- కొనడానికి డబ్బుల్లేని స్థితికి దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు అసమర్థంగా ఉందని.. పౌర సేవల మెరుగుదలకు నిధులు సైతం పెరగడం లేదన్నారు. మజ్లిస్ పార్టీ నుంచి నగరాన్ని రక్షించాలంటే.. చైతన్యంతో ఓటు- వేయాలని ప్రజలకు ఆయన సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చినపుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.
కాంగ్రెస్ నాయకులు విదేశీ పెట్టు-బడుల గురించి చెబుతున్నారు..కానీ అవి ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక, పన్నుల సంస్కరణలు ఉగ్రవాదం, మతోన్మాదాన్ని అరికట్టడంతోపాటు- సమర్థవంతమైన విదేశాంగ విధానం.. ఇలా అన్నింటిలో ప్రగతి కనిపిస్తోందని చెప్పారు. గతంలో విద్యుత్ కోసం రైతులు మోటార్ల దగ్గర నిద్రించాల్సి వచ్చేదని..మోదీ పాలనలో విద్యుత్ కోతల్లేని దేశంగా మారిందన్నారు. సనత్ నగర్,మల్కాజ్‌గిరి,దిల్‌సుఖ్‌నగర్, గౌలిపుర,చార్మినార్,నాంపల్లి, సోమాజిగూడ, ఖైరతాబాద్,కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గౌతం రావు గారిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మజ్లిస్ పార్టీ ఇప్పుడేం ఓల్డ్ సిటీ-కి మాత్రమే పరిమితం కాలేదని, తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తూ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.

## ట్రైన్‌లో అత్యాచారం ఘటన అంతా..ఉత్తిదే యువతి నాటకం నడిపినట్లు గుర్తించిన పోలీసులు

మొదటిపేజీ తరువాయి




ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ ట్రైన్ లోనుండి జారిపడిన యువతి, అనంతరం తనపై అత్యాచారం జరిగిందని కథ అల్లింది. ఆమె కథనాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో అనుమానితులుగా 100 మందిని పోలీసులు విచారించగా, అసలు విషయానికి దగ్గరయ్యారు. కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసులు 250 సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ని పరిశీలించారు. అనేక కోణాల్లో వీడియోలను అధ్యయనం చేసిన అనంతరం, యువతి కథనాల్లో అనేక అనుమానాస్పద అంశాలు బయటపడ్డాయి. ఎటు-వంటి ఆధారాలు ఆమె చెప్పిన కథనాలను సమర్థించలేదని పోలీసులు తేల్చారు. విచారణలో చివరికి యువతి అసలు విషయం వెల్లడించింది. రీల్స్ చేస్తూ ట్రైన్ నుంచి జారిపడిన విషయాన్ని దాచిపెట్టి, అత్యాచారం జరిగినట్టు అబద్ధం చెప్పినట్టు- ఒప్పుకుంది. పోలీసులు లీగల్ ఒపీనియన్ తీసుకుని, ఎటు-వంటి అత్యాచారం జరగలేదని నిర్ధారించి కేసును మూసివేశారు.

# పేదవాడి కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి

- పార్ట్- బి లో ఏడు లక్షలు ఎకరాలకు పరిష్కారం చూపిస్తాం
- అబాదీ ఇళ్లకు కూడా డాక్యుమెంట్లు
- త్వరలో భూభారతి టోల్‌ఫ్రీ నెంబర్
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






**ములుగు ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 18 :** గత ప్రభుత్వం కుట్ర పూరితంగా పార్ట్ -బి లో పెట్టిన 18 లక్షల ఎకరాలలో ఆరు నుంచి ఏడు లక్షల వరకు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ భూములకు ఈ భూభారతి చట్టంతో పరిష్కారం చూపిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సి సిఎల్ ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో భూభారతి పైలెట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కన్నీటిని తీర్చేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మేము ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తాం అన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే చెప్పులు అరిగేలా అధికారుల చుట్టూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగారని ఇప్పుడు ఇంకా ఆ అవసరం రైతులకు లేదని అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిపై గత పాలకులు ఏనాడు కూడా రెవెన్యూ సదస్సు పెట్టలేదని ఒకవేళ రెవెన్యూ సదస్సులు పెట్టి ఉంటే ఆనాడే ఆ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడేవారని, గత పాలకులు చేసిన తప్పులను ఇప్పటికీ గ్రహించడం లేదని వారికి జ్ఞానోదయం కావడం లేదన్నారు. గతంలో 2020- ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025- భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు డాక్యుమెంట్లు లేని అబాదీ ఇల్లు అని పిలుచుకునే నివాసగృహాలకు డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం అన్నారు. భూ భారతి సమస్యల పరిష్కారానికి గాను తమ కార్యాలయం, సిసిఎల్ఏ కార్యాలయంను అనుసంధానించే టోల్ ఫ్రీ నెంబరును త్వరలో ప్రజలకు తెలియజేస్తాం అని తెలిపారు. గిరిజన, గిరిజనేతరులు ఉండే ప్రాంతంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఒక కమిటీని నియమిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. 2020 ధరణి చట్టంలో సాదా బైనమ అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందనీ అన్నారు. గతంలో రైతులు సాదా బైనామ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తు లో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ధరణి పార్ట్ బి లో ఉన్న ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల పేదవారి భూములకు భూభారతి 2025 చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. నాయకుల స్వార్థం కోసం గాని, వారి ప్రయోజనాల కోసం చేసే చట్టం కాదు కేవలం పేద ప్రజల ప్రయోజనాల కోసం చేసిన చట్టమే భూభారతి చట్టం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందనీ, పేదవాడి చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అని, కుల, మత, వర్ణ, వర్గ, ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికీ అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు స్వయంగా పేదవాడి కష్టాన్ని వారి సమస్యలను తెలుసుకోని వాటి పరిష్కారం చూపాలన్నారు. రైతులు తొందరపడి భూభారతి చట్టం ద్వారా తమకు న్యాయం జరగలేదని ఎవరూ కూడా అపోహలకు నిరాశ నిస్పృహ లకు లోను కావద్దని అన్నారు. రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మంత్రి కొండ సురేఖ మాట్లాడు తూ...భూభారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు ఎవరు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. చట్టాల అమలులో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్ర మాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు. తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ...తల్లికి బిడ్డకు ఎలాంటి సంబంధం భూమికి రైతుకు అలాంటి సంబంధం. రైతుల సమస్యలను పరిష్క రించడానికి భూ భారతి చట్టం. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడా నికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. కాస్తూలో ఉన్న నిజమైన రైతులకు భూమి హక్కు పత్రాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతున్నదని, భూమి రైతుకు ఆదాయం బలమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా పండించిన సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసి బియ్యం రూపంలో తిరిగి ప్రజలకే ఉచితంగా అందిస్తున్నదని అన్నారు. ధరణి పేరుతో గత పాలకులు రైతులను దగా చేశారని, అధికారులను బెదిరించి గత ప్రభుత్వ నాయకులు అక్రమంగా వందల ఎకరాల భూములు వారి పేరు మీద నమోదు చేసుకొని కోట్లాది రూపాయల రైతుబంధు దిగమింగారిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఆక్రమించుకున్న భూములతో పాటు ప్రభుత్వ భూములను కాపాడేందుకే ప్రభుత్వం నూతన చట్టాన్ని తెచ్చిందని, నూతన చట్టాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ అప్పులు తీర్చుతూ సంక్షేమ ఫలాలను అందిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 59 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు గుర్తించాలని కోరారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ.. భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ వాతావరణం మొదలైందని అన్నారు. ఈ చట్టంపై అవగాహన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్ లు స్వయంగా ప్రతి రైతుతో మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుతూ రైతుల భూ సమస్యలను తెలుసుకుంటున్నారని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా , ఏ భూమి పై కాస్తు లో ఉన్నారో , వారి ఆధీనంలో ఉన్న భూమిపై హక్కు ఎలా కల్పించాలో ఈ చట్టం వివరంగా ఉందని స్పష్టం చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు వాగ్దానంలో అన్నింటిని అమలు చేస్తున్నామని, ఇచ్చిన వాగ్దానాలు కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో నిరుపేదలు కడుపునిండా తిండి తింటున్నారని హర్షం వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఎన్ ఆర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు ధరణి పేరుతో రైతులను దగా చేశారని, గత పది సంవత్సరాలుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలను అన్యాయంగా తొలగించి ఆవేదనకు గురి చేశారు అని, దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశంతో భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. తీసుకువచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల పాపం తగిలే గత ప్రభుత్వం ఓటమి పాలైందని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు రైతులను ఎవరికి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. 2025 భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో 14 రకాల వెసులుబాటు పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ ,ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మ్యూటేషన్ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం స్థానిక రెవెన్యూ అధికారులు దరఖాస్తు చేసుకున్న గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్ , సరిహద్దులు , పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారాలు చట్టబద్ధంగా స్థానిక తహసిల్దార్, ఆర్డీవో , జిల్లా కలెక్టర్ అధికారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధ గా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరూ కూడా మధ్యవర్తులతో దళారులతో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమములో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్ డి ఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సాంస్కృతిక కళాకారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి పిల్లలని కిరాతకంగా నరికి తాను ఆత్మహత్య చేసుకున్న తల్లి



- కుత్బుల్లాపూర్ గాజుల రామారం బాలాజీ లేఔట్ లో దారుణం
- వేట కొడవలితో ఇద్దర పిల్లల్ని నరికిన కన్న తల్లీ
- తాను పై అంతస్తు నుండి దూకి ఆత్మహత్య





**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) ఏప్రిల్ 18 :** కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్కిల్ బాలాజీ లేఔట్ లో కాలనీ వాసులు కంటతడి పెట్టించిన దారుణ ఘటన ఇద్దరి పిల్లలను వేట కొడవలితో కిరతకంగా నరికి అపార్ట్మెంట్ పై అంతస్తు నుండి దూకి తాను ఆత్మహత్య చేసుకుంది ఇక వివరాల్లోకి వెలితే తల్లి పేరు తేజస్వి రెడ్డి ఆమె కుమారులు హార్శిత్ రెడ్డి (7) ఆశిష్ రెడ్డి (5) గత కొంత కాలంగా తన మానసిక పరిస్థితి బాగోలేదు అని స్థానికులు తెలిపారు తన పెద్ద కుమారుడు హార్శిత్ అక్కడికక్కడే మరణించగా చిన్న కుమారుడు తీవ్రమైన గాయాల తో రక్తపు మాడుగులో కొట్టుమిట్టు ఆడుతున్న ఆశీష్ ను రామ్ రాజ్ హాస్పిటల్కు తరలించగా మార్గ మధ్యలో చనిపోయాడు పిల్లలకు చిన్న దెబ్బ తగిలితేనె తట్టుకోలేని కన్న తల్లి ఏకంగా వేట కొడవలితో నరకడం అనేది దారుణం కుటుంబ కలహాలు తో కొద్ది రోజులుగా మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తున్న తేజస్వి రెడ్డి ఇంత దారుణనికి వొడికాదుతుందని అనుకులేదు అని అపార్ట్మెంట్ వాసులు అన్నారు ఈ ఘటనకు ముందు ఆరు పేజీల సూసైడ్ నోట్ ఆర్ రాసి అందులో తాను పడిన మనో వేదనను వివరిస్తూ కుటుంబ పరమైన ఒత్తిడిని తట్టుకోలేను అని వివరిస్తూ రాసారు అని పోలీసులు తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు ఘటనస్థలానికి బాలానగర్ డీసీపీ, జీడిమెట్ల సీఐలు క్లూస్ టీమ్ సహకారం తో పరిశీలన చేపట్టారు అదేవిదంగా పిల్లలను చంపాల్సిన కారణాలు ఏంటో దర్యాప్తు లో తెలియచేస్తాం అలాగే తన మానసిక పరిస్థితి విష్యం కూడా కొంత అనుమానాలు వెక్తం అవుతున్నాయి అని అన్నారు.


## మర్యాదపూర్వకంగా ఎసిపి ని కలిసిన ఇందల్వాయి ఎస్ఐ



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్18 :** నూతనంగా ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టినందుకు ఏసిపి రాజా వెంకటరెడ్డికి ఇందల్వాయి ఎస్ఐ సందీప్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. శుక్రవారం ఏసీపి కార్యాలయంలో సందీప్ కుమార్ తో ఏసిపి రాజా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో నికాసుగా ఉండాలని ఎస్ఐకు ఆయన సూచించారు. ముఖ్యంగా ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్వరంగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అధిక వడ్డీ వసూలు దారులపై శాఖ పరమైన చర్యలు తీసుకునే విధంగా కృషియాలని ఏసిపి రాజా వెంకటరెడ్డి

## నగరంలో భారీ చోరి

**- 13 తులాల బంగారం, 40తులాల వెండి అపహరణ**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 18 :** నగరంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ జరిగింది. ఈ సంఘటన శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. మిస్బావుల్ రెహ్మాన్ అనే వ్యక్తి కుటుంబ సమేతంగా హైదరాబాద్ వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. పడక గదిలో ఉన్న బీరువాను ధ్వంసం చేసి అందులోని 13 తులాల బంగారం, 40 తులాల వెండితోపాటు నగదును ఎత్తుకెళ్లారు. ఈ చోరీ గురువారం రాత్రి జరిగి ఉంటుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం ఉదయం మిస్బాహుల్ రెహమాన్ కొడుకు ఇంటికి వచ్చేసరికి గేట్ తాళం వేసింది వేసినట్టు ఉండగా ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడినట్టు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు. పోలీసులు క్లూస్ టీం ద్వారా ఆనవ్లాళ్ళు, వేలిముద్రలు సేకరించారు.

## అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో కార్మికులకు అవగాహన




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 18 :** నిజామాబాద్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఖానాపూర్ రోడ్ లో ఆర్కే ఇండస్ట్రీస్ లో ఐదవ రోజు అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా అవగాహన కల్పించారు. శుక్రవారం ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులకు, యాజమాన్యానికి అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో 50 మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్గిమాపక అధికారి నరసింహారావు, సిబ్బంది సుమన్, కిరణ్ కుమార్, ప్రశాంత్ గౌడ్, సురేందర్ పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

- సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు
- ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు
- అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 18 :** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం డిచ్పల్లి మండలంలోని నడిపల్లిలో, మోపాల్ మండల కేంద్రంలో గల రైతు వేదికలలో వేర్వేరుగా నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు.చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్య లు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొద టి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, నిజామాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిచ్పల్లి మండల స్పెషల్ ఆఫీసర్ యోహాన్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# విడిసి చొరవతో... రాలిన దడువత్ డబ్బులు

- ఆరేండ్ల సమస్యకు లభించిన పరిష్కారం
- పోలీస్ స్టేషన్ కు వెళ్ళినా జరగని న్యాయం...?
- గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్న దోపిడీలు
- ఇకనైనా అధికారులు స్పందించాలని చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి



**బుగ్గారం (మన వెలుగు) ఏప్రిల్ 18 :** గ్రామ అభివృద్ధి కమిటీ బుగ్గారం చొరవతో ఓ రాజకీయ నాయకుని వద్ద గత ఆరేండ్ల కాలం నుండి నిలిచి పోయిన పంచాయతీ "దడువత్" డబ్బులు వసూలు అయ్యాయి. గత ఆరేండ్ల సమస్యకు పరిష్కారం లభించింది.గతంలో ఈ యొక్క పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్ళినా న్యాయం జరుగలేదని బాధితుని ఆరోపణ. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన పచ్చిమట్ల సత్తన్న గౌడ్ అనే వ్యక్తికి తన కుటుంబ సభ్యులతో పంచాయతీ ఏర్పడ్డది. కాగా గత ఆరు సంవత్సరాల క్రితం కుల సంఘం మండల అధ్యక్షుడు అయిన అప్పటి అధికార పార్టీకి చెందిన ఓ రాజకీయ నాయకుడు (తాజా మాజీ ప్రజా ప్రతినిధి భర్త) చట్టానికి విరుద్ధంగా, అక్రమ పద్ధతిలో ఈ పంచాయతీని చేతబట్టాడు. ఇరువర్గాల వద్ద రూ.5000 (ఐదు వేల) చొప్పున దడువత్ తీసుకున్నాడు.గత ఆరేండ్ల నుండి పంచాయతీ తెంపేది లేదు. బాధితుడికి న్యాయం చేసేది లేదు. తీసుకున్న దడువత్ డబ్బులు తిరిగి ఇచ్చేది లేదు. గతంలోనే ఈ పంచాయతీ కాస్త స్థానిక పోలీస్ స్టేషన్ వరకు కూడా వెళ్లింది. అయినా నేటికీ పరిష్కారంకు నోచుకోలేదు. పంచాయతీ తెగక పోవడంతో విసిగి వేసారిన బాధితుడు తన దడువత్ డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని గత ఆరేండ్ల నుండి సదరు నాయకుని వద్దకు తిరుగుతు న్నాడు. ఎంత తిరిగినా.... ఎంత బ్రతిమి లాడినా.... కుల సంఘం జిల్లా పెద్దల వరకు వెళ్ళినా.... సదరు నాయకుడు ససేమిరా అంటూ... కుంటి సాకులతో... ఆ దడువత్ డబ్బులు నేటికీ తిరిగి ఇవ్వడం లేదు. చివరకు మరో రాజకీయ నాయకుడు ఇచ్చిన సలహా మేరకు సదరు బాధితుడు బుగ్గారంలోని "గ్రామ అభివృద్ధి కమిటీ" ని సంప్రదించాడు. బాధితుడు చెప్పిన వివరాలన్ని గ్రహించి సాక్ష్యా దారాలను తెలుసుకొని, పలువురు పంచాయతీ పెద్దలతో మాట్లాడి విడిసి బృందం వాటిని పరిశీలించారు. వెంటనే సంబంధిత కుల సంఘం జిల్లా అధ్యక్షులతో సమస్యను, జరిగిన అన్యాయాన్ని, మోసాన్ని వివరించారు. వెంటనే మీ కుల సంఘం ద్వారానే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిచో బాధితునికి అండగా ఉండి న్యాయ పోరాటం చేయాల్సి ఉంటదని విడిసి బృందం ఆ జిల్లా అధ్యక్షునితో తేల్చి చెప్పింది. విడిసి బృందం అందజేసిన న్యాయమైన సూచనలతో సదరు కుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంటనే స్పందించారు. కేవలం గంట వ్యవధి లోనే బాధితునికి సదరు రాజకీయ నాయకుడు సుమారు ఆరేండ్ల క్రితం తీసుకున్న దడువత్ రూ.5,000 బాధితుని వద్దకు వచ్చి తిరిగి చెల్లించాడు. విడిసి కృషి వల్ల పేదవాడినైన నాయొక్క దడువత్ డబ్బు లు తిరిగి వచ్చాయని బాధితుడు పచ్చిమట్ల సత్తన్న గౌడ్ హర్షం వ్యక్తం చేసారు.కాగా ఇలాగే అనేక చోట్ల అక్రమంగా రాజకీయ నాయకులు, పంచాయతీల పెద్ద మనుషులు దడువత్ లు తీసుకుంటూ వేలాదిగానే కాకుండా లక్షల్లో కూడా దోచుకుంటున్నారని విడిసి కోర్ కమిటీ చైర్మన్ అయిన ఎండిసి కన్వీనర్ చుక్క గంగారెడ్డి ఆరోపించారు. అక్రమ దడువత్ లే కాకుండా దావత్ ల పేరుతో లక్షలాది రూపాయలు బాధిత పేద ప్రజల నుండి పంచాయతీ పెద్దలు దోచుకుంటున్నారని ఆయన వివరించారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు చిన్న - చిన్న తగాదాలతో లక్షల్లో నష్ట పోతున్నారని తెలిపారు. పంచాయతీ పెద్ద మనుషులు స్వార్థపూరితంగా, రాజకీయంగా, కుట్ర పూరితంగా పంచాయతీ తీర్మానాలు చేస్తున్నారని తెలిపారు. చిన్న - చిన్న తగాదాలను కూడా పెద్దగా సృష్టించడం, ఏండ్ల తరబడి పంచాయతీలు పరిష్కారానికి నోచుకోకుండా చేయడంతో పేద ప్రజలు తీవ్రంగా మోస పోతున్నారని అన్నారు. సంబంధిత అధికారుల పేరుతో కూడా పంచాయతీ పెద్దలు, రాజకీయ నేతలు నేటికీ కూడా భారీ దోపిడీలకు పాల్పడుతున్నారని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టాలని బుగ్గారం విడిసి విజ్ఞప్తి చేస్తోందన్నారు. లేకుంటే నిరుపేదలు ఈ పంచాయతీల పేరుతో జరిగే దోపిడీలను, మద్యం - మాంసంతో కూడిన దావత్ (విందు) లను, పంచాయతీ దళారుల చేష్టలను తట్టుకునే పరిస్థితి లేక ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయని చుక్క గంగారెడ్డి సూచించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని



**మెట్ పల్లి (మన వెలుగు) ఏప్రిల్ 18 :** స్వర్గీయ మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల జ్ఞాపకార్థం ఈనెల 20న ఆదివారం మెట్పల్లి పట్టణంలోని స్థానిక సాయి శ్రీనివాస హాస్పిటల్, కాంటినెంటల్ హాస్పిటల్ గచ్చిబౌలి హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించ నున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సాయి శ్రీనివాస హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మెట్పల్లిలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. కొమిరెడ్డి రాములు కుటుంబంతో తమకు వ్యక్తిగతంగా, రాజకీయంగా ఉన్న సుదీర్ఘకాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయాలలో తనను నిరంతరం వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ, తమ ఎదుగుదలకు కృషి చేసిన రాజకీయ గురువు కొమిరెడ్డి రాములని, మరోవైపు తనకు వృత్తిపరంగా వ్యక్తిగత తోడ్పాటునందించి తాను జీవితంలో స్థిర పడడానికి తోడ్పడ్డారని కొనియాడారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన రాములు ఉన్నత విద్యనభ్యసించి న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ రాజకీయాలలో ప్రవేశించారని, విద్యార్థి దశ నుండే తొలి దశ తెలంగాణ పోరాటానికి నాయకత్వం వహించి, అప్పటి ప్రభుత్వం చే అరెస్టయి జైలు జీవితం గడిపారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పరితపించిన కొమిరెడ్డి రాములు.. శాసన సభ్యునిగా కొనసాగిన కాలంలో అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎనలేని అభివృద్ధి చేశారని అన్నారు. రాములు ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీపీ గా గెలిచిన జ్యోతక్క అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభ లో అడుగుపెట్టారని అన్నారు. దంపతులిరువురు ఎమ్మెల్యేలుగా ఈ ప్రాంతంలో ఎంతో ఎత్తుకు ఎదిగి అభివృద్ధిలో తమదైన ముద్ర వేశారని వారు లేని లోటు వ్యక్తిగతంగా తమకే కాకుండా ఈ ప్రాంతానికి తీరని లోటని అన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం తాము నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలు గతంలో కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల చేతులమీదుగా ప్రారంభించే వాడినని, ప్రస్తుతం వారు లేకుండా వారి స్మారకార్థం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించవలసి రావడం తమను బాధకు గురి చేస్తోందంటూ శ్రీనివాస్ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ హాఫీజ్, పట్టణ వార్డ్ కౌన్సిలర్ యామ రాజయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్ తేజ, చిదుగు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ జెల్ల మురళి



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 18 :** కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి,ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ జెల్ల మురళి అని ప్రగతి శీల భవన, ఇతర నిర్మాణాల కార్మిక సంఘం(బీఓసీ) రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ అనురాధ అన్నారు. జెల్ల మురళి సంస్మరణ సభ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బోర్గం(పి) శ్రామిక నగర్ గూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా పెట్టుబడిదారులు శ్రామిక వర్గాన్ని శ్రమను దోచుకుంటూనే ఉన్నారన్నారు. ఆ దోపిడీ వర్గ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఇన్నేళ్లు మురళి పోరాడి శ్రామికుల పక్షాన నిలబడ్డారని తెలిపారు. పీడిత ప్రజలకు సమాన అవకాశాలు ఇవ్వాలని కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని మురళి కోరుకున్నాడన్నారు. నిజామాబాద్ నగరంలో వందలాది మంది పేద కుటుంబాలకు ఇండ్ల పట్టాల ఉద్యమంలో మురళి అన్న ముందున్నాడని,మురళి అన్న జీవించినంత కాలం కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి ఆదర్శంగా ఉన్నడని,ఆయన మరణం విప్లవోద్యమానికి తీరనిలోటని అన్నారు. మరో వక్త సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వ హిందుత్వ రాజకీయాలు ప్రజలకు ఏం కావాలో ప్రశ్నించకుండా మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో మొత్తం శ్రామిక వర్గంలో హిందూ మతంలో ఉన్న కార్మిక వర్గమే ఎక్కువ శాతం ఉన్నదని మరి అలాంటి కార్మిక వర్గానికి నీడ,తిండి,మౌలిక సదుపాయాలు,ఉద్యోగాలు,శ్రమకు తగ్గ వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ విధానాలపై ప్రజలు,శ్రామిక వర్గం కళ్ళు తెరవాలని,మతం పేరుతో చేస్తున్న దోపిడి,మోసం ను తిరస్కరించాలని కోరారు. నిజామాబాద్ నగరంలో ఐఎఫ్టియు సంఘ నిర్మాణాన్ని విస్తృతం చేయడంలో కీలకపాత్ర ఉందన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడంలో విఫలమవుతున్నాయని,దేశంలోని వనరులను కొంత మంది పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని అన్నారు. ప్రజల్ని,కార్మిక వర్గం ను ఏకం చేసి కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం గా దోపిడి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించినప్పుడే కామ్రేడ్ జెల్ల మురళి కి నిజమైన నివాళి అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అన్నారు. ఈ సభలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య,ఎన్ దాసు,నీలం సాయిబాబా,మల్లిఖార్జున్ లు ప్రసంగించారు. డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్,నగర కార్యదర్శి సాయి బాబా,ఇఫ్టు నాయకులు సూర్యశివాజీ, శివకుమార్, పీవోడబ్ల్యూజిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ,భారతి, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు సాయిరెడ్డి, సత్యం, బండమీద నర్సయ్య, రమేష్, జన్నారపు రాజేశ్వర్, గంగాధర్,నతా నీయల్, కుటుంబసభ్యులు శ్రామిక నగర్ గూడెం ప్రజలు పాల్గొన్నారు.

## ఐడీఓసీ కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 18 :** జిల్లాలో ప్రస్తుత వేసవిలో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తినా, ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 6644 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని అన్నారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలు, తాగునీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు.అదేవిధంగా, తాగునీటి సమస్య ఉన్నట్లయితే సెల్ నెంబర్ : 7382844951 కు, ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ : 7382844769 కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. %అసీఎఅఅఓఖఎఎ ఖఎప్త్రఖఅశ్రీ.ఎశీఎ% కు మెయిల్ ద్వారా కూడా సమాచారం తెలియజేయవచ్చని అన్నారు. జిల్లా ప్రజలు, రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియో గించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# కనిపించడం లేదు




**గొల్లపల్లి (మనవెలుగు) ఏప్రిల్ 18 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన చిట్యాల గణేష్,తండ్రి నారాయణ , 19 సంవత్సరాల యువకుడు గురువారం నుండి కనిపించడం లేదు. ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సమాచారం అందించగలరు.ఎస్ఐ గొల్లపల్లి 8712656826, సీఐ ధర్మపురి 8712656817, కుటుంబ సభ్యులు నెంబర్లు.. 8106403650, 9515830425

# విజయవాడలో కీర్తి సురేశ్ సందడి



విజయవాడలో టాలీవుడ్ మహానటి కీర్తి సురేశ్ సందడి చేశారు. నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా కీర్తి సురేశ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నటితో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నేను శైలజా' అనే మూవీతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది కీర్తి సురేశ్. ఆ తర్వాత 'మహానటి'తో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఈ సినిమాతో జాతీయ ఉత్తమనటిగా అవతరించింది. ఆ తర్వాత తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో వరుస పెట్టి సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం కీర్తి ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కీర్తి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్‌లో బాలీవుడ్ నటి రాధికా ఆప్టే కీలక పాత్రలో నటించబోతుంది.

# బద్రీ..రీ రిలీజ్‌కు సన్నాహాలు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్ తొలినాళ్లలో వచ్చిన సినిమా బద్రి. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొడుతున్న టైమ్ లో పూరి జగన్నాథ్ ని దర్శకునిగా పరిచయం చేస్తూ చేసిన సినిమా బద్రి. 2000లో విడుదలైన ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. మరి ముఖ్యంగా పవర్ స్టార్ చెప్పిన 'నువ్వు నంద అయితే నేను బద్రి బద్రీనాథ్ అయితే ఏంటి అన్నటువంటి డైలాగ్స్ యూత్ లో మంచి క్రేజ్ ను తీసుకువచాయి. పవర్ స్టార్ బెస్ట్ సినిమాలో బద్రికి స్పెషల్ ప్లేస్ ఉంటుంది. కాగా ఇప్పుడు మరోసారి బద్రి తన మాస్ మ్యానరిజం చూపించేందుకు రెడీ అవుతున్నాడు. టాలీవుడ్ లో ఇటీవల రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బద్రి కూడా రిరిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రీరిలీజ్ కావాల్సి ఉంది కానీ అనుకోని కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. కానీ ఈ ఏడాది పవన్ బర్త్ డే కానుకగా అనగా సెప్టెంబర్ 2కి రిరిలీజ్ చేసే ప్లానింగ్స్ లో ఉన్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం ప్రింట్ పనులు జరుగుతున్నాయని సమాచారం. మంచి క్వాలిటీతో, పర్ఫెక్ట్ ఆడియో క్వాలిటీతో ఈ సినిమాను రిలీజ్ తీసుకురానున్నారని టాక్.

## కన్నప్ప అద్భుతంగా ఉంటుంది

# నటుడు మంచు మనోజ్ వెల్లడి



మంచు విష్ణు కీలక పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కన్నప్ప' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా మంచు విష్ణు పలు విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. అన్ని వర్గాలు, భాషల వారు చూసేలా మనం సినిమా తీస్తున్నప్పుడు హిందీ ప్రేక్షకుల వద్దకు కూడా వెళ్లి మన సినిమాను ప్రచారం చేసుకోవాలని అన్నారు.అందుకే 'కన్నప్ప' నా గత చిత్రాల మార్కెట్‌కన్నా మించిపోవడమే కాదు, భారీ బడ్జెట్‌తో రూపొందించాం. ఈ సినిమాను ఎక్కువ మంది ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలన్నది మా ఆలోచన. మా 'కన్నప్ప' ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఎన్నో అద్భుతమైన కథలు ఇంకా ఉన్నాయి. అవి కార్యరూపం దాల్చే విషయమై బాలీవుడ్ స్టార్స్‌తో ఇప్పటికే చర్చలు కొనసాగిస్తున్నాం అని మంచు విష్ణు అన్నారు. ప్రజలెప్పుడూ వీళ్లు దక్షిణాది, వాళ్లు ఉత్తరాది నటులు అని చూడరు. అందరూ మన నటులే అనుకుంటారు. దర్శక-నిర్మాతలు మూలాలకు వెళ్లి కథా రచనపై దృష్టిపెట్టాలి. అప్పుడే అందులోని భావోద్వేగాలను కథలోకి తీసుకురాగలరు. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. అదే సమయంలో విజయాల రేటు మాత్రం అన్ని ఇండస్ట్రీల్లోనూ ఒకేలా ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీలను బాలీవుడ్‌కు వ్యతిరేకంగా చూపించడం సరైనది కాదని నా అభిప్రాయం అని అన్నారు.

అర్జున్ సన్నాఫ్ వైజయంతి

పాత కథకు కొత్త మెరుగులు

నిర్మాణంలో ఉండగానే చర్చనీయాంశమైన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. కల్యాణ్‌రామ్ సినిమా అనగానే మాస్ ఆడియన్స్ సినిమాపై ఆసక్తి చూపించడం సాధారణం. ఈ సినిమాలో ఆయనకు సీనియర్ నటి విజయశాంతి కూడా తోడవ్వడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. పైగా తల్లీకొడుకుల నేపథ్య కథాంశంతో రూపొందిన ఈ సినిమాలో విజయశాంతి తనకు బాగా కలిసొచ్చిన పోలీసాఫీసర్ రోల్ చేశారు. కల్యాణ్‌రామ్ పాత్ర అత్యంత శక్తిమంతంగా ఉంటుందని ప్రమోషన్స్‌లో మేకర్స్ తెలియజేశారు. కథలోకి వెళితే..వైజయంతి(విజయశాంతి) సిన్సియర్ ఐపీఎస్ ఆఫీస్. ఆమెకు ఒక్కకానొక్క కొడుకు అర్జున్(కల్యాణ్‌రామ్). అర్జున్‌ని ఎలాగైనా ఐపీఎస్ ఆఫీసర్‌గా చూడాలనేది వైజయంతి కల. అందుకు తగ్గట్టే తనను ఐపీఎస్ చదివిస్తుంది. ట్రైనింగ్ కోసం ఢిల్లీ పంపిస్తుంది. ఏడాది ట్రైనింగ్ పూర్తి చేసుకొని తిరిగిరావాల్సిన అర్జున్.. వెళ్లిన అయిదోరోజే తిరిగి వచ్చేస్తాడు. కారణం తన తండ్రి మరణం. నేవీ అధికారి అయిన తన తండ్రి సముద్రంలో ప్రమాదవశత్తూ మరణించాడని పోలీసులు చెబుతారు. నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు.. అదో హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్.. తన తండ్రిని చంపిన వ్యక్తులపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ.. అర్జున్‌ని వైజయంతి వారిస్తుంది. చట్టప్రకారం దోషులకు శిక్షపడేలా చేస్తానని, నువ్వు ఐపీఎస్ పూర్తి చేయాలని చెప్పి కొడుకుని మళ్లీ ట్రైనింగ్‌కి పంపించేస్తుంది. ఏడాది తర్వాత అర్జున్ శిక్షణ ముగించుకొని తిరిగొస్తాడు. తన తండ్రి కేసుకు సంబంధించిన

జడ్జిమెంట్ ఆరోజే. అర్జున్ తండ్రిది హత్య కాదని, అది ప్రమాదవశత్తే జరిగిందని కోర్టు తీర్పు ఇస్తుంది. హంతకులు కోర్టు నుంచి బయటకొస్తూనే వైజయంతిని అవమానంగా మాట్లాడతారు. అన్యాయం ముందు చట్టం, న్యాయం ఓడిపోవడం కళ్లారా చూస్తాడు అర్జున్. తన కళ్లముందే తల్లిని అవమానిస్తుంటే భరించలేకపోతాడు. అతని కోపం కట్టలు తెంచుకుంటుంది. కోర్టు ఎదురుగానే హంతకుడ్ని కొట్టి చంపేస్తాడు. అంతేకాదు, తన తండ్రి హత్యకు కారణమైన ముఠాలో 41మందిని నరికి చంపేస్తాడు. ఐపీఎస్ కావాల్సిన కొడుకు కంటిముందే హంతకుడుగా మారడం చూసిన వైజయంతి నిశ్చేష్టురాలైపోతుంది. గూండాగా మారిన కొడుకు మీదే యుద్ధానికి సిద్ధమవుతుంది. మరి విధి విడదీసిన ఈ తల్లీబిడ్డలు మళ్లీ ఎలా కలిశారు? ఐపీఎస్ అవ్వాల్సిన అర్జున్ గూండాగా మారి సాధించిందేంటి? అన్నదే సినిమా కథ.భావోద్వేగాలతో కూడిన మాస్ ఎంటర్‌టైనర్ ఇది. దర్శకుడు ప్రదీప్ చిలుకూరి సినిమాను నడిపించిన విధానం బావుంది. హీరోను గూండాగా ఓపెన్ చేసి, తాను అలా మారడానికి గల కారణాన్ని హృద్యంగా చెప్పిన తీరు బావుంది. తండ్రిని చంపిన వారిపై పగతీర్చుకోవడం.. ఈ క్రమంలో కష్టాల్లోవున్న జనాలకు అండగా నిలవడం.. కథలో ప్రధానమైన అంశాలు ఈ రెండు అయితే.. వీటికి తోడు డ్రగ్స్‌ని, మాఫియాని కూడా లింక్ చేశాడు దర్శకుడు. ఒకడ్ని మించిన ఒకడ్ని విలన్‌గా పరిచయం చేసుకుంటూ.. ఒకడి తర్వాత ఒకడ్ని చంపుకుంటూ మొత్తంగా తెరంతా రక్తపాతాన్ని సృష్టించేశాడు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి. యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ బావున్నాయి. ఓ దశలో కథలోని ఎమోషన్‌ని యాక్షన్ డామినేట్ చేసిందా అనిపిస్తుంది.

# రాశాను లేఖలెన్నో..



లేఖల ద్వారా భావోద్వేగాలు పంచుకున్న వెనకటి రోజులే ఎంతో ప్రత్యేకమంటోంది నటి పూజా హెగ్డే . ఆ రోజుల్ని ఇప్పుడు తానెంతో మిస్ అవుతున్నానని తెలిపింది. ప్రస్తుతం ఆమె.. సూర్య కలిసి నటించిన చిత్రం 'రెట్రో'. కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కించిన ఈ సినిమా మే 1న థియేటర్లలోకి రానుంది. ఇదొక పీరియాడిక్ యాక్షన్ డ్రామా కథతో రూపొందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రచార కార్యక్రమాల్లో భాగంగా "1980-90ల కాలం రోజుల్ని గుర్తు చేసుకుంటే ఇప్పుడు మీరేం మిస్ అయ్యారని ఫీలవుతున్నార"ని ప్రశ్నించగా "లెటర్స్" అంటూ బదులిచ్చింది. "వాట్సప్ లేని ఆ రోజులు ఎంతో ప్రత్యేకం. ఎందుకంటే నాకు మెసేజింగ్ చేయాలంటే అసలు నచ్చదు. ఆ రోజుల్లో ఎవరితో మాట్లాడాలన్నా చక్కగా లేఖలు రాసుకునే వాళ్లు. ఆ రోజుల్ని మనం ఇప్పుడు కోల్పోయాం. ఆ రోజుల్లో ఒకరికి ఓ లేఖ రాస్తే.. అవతలి వాళ్లు తిరిగిచ్చే ప్రత్యుత్తరానికి.. ఆ లేఖ కోసం చూసే ఎదురు చూపులకు ఓ విలువ ఉండేది. అలా పేపర్.. పెన్ పట్టుకుని మన భావోద్వేగాలకు అక్షర రూపం ఇవ్వడంలోనే ఓ మ్యాజిక్ ఉంది. అదొక అద్భుతమైన కళ. దాన్ని ఇప్పుడున్న డేటాలా ఎవరూ డిలీట్ చేయలేరు. అవతలి వాళ్ల ఎమోషన్స్‌ను లేఖ రూపంలో ఫిజికల్‌గా స్పృశించగలుగుతాం. అలాంటి సింపుల్ జీవితాల్ని.. అందులోని అద్భుతమైన క్షణాల్ని ఇప్పుడు మనమంతా కోల్పోయాం. నేనైతే నా జీవితంలో చాలా లేఖలే రాశా" అని చెప్పుకొచ్చింది పూజ. ఆమె త్వరలో ఓ ప్రేమకథా చిత్రంతో తెలుగులోకి రీఎంట్రీ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఆ చిత్ర వివరాల్ని త్వరలో సదరు నిర్మాణ సంస్థ ప్రకటించనున్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఆమె తమిళంలో 'జన నాయగన్', 'కూలీ', 'కాంచన

# 4వేల మంది అభిమానులను కలిసిన సూర్య



అభిమానులతో సరదాగా గడపడంలో ఎప్పుడూ ముందుంటారు కోలీవుడ్ హీరో సూర్య . తాజాగా తన ఫ్యాన్స్‌తో సమావేశమయ్యారు ఈ హీరో. వీళ్ల కోసం తమిళనాడులోని ప్రత్యేక మీటింగ్ ఏర్పాటుచేశారు. సూర్య ప్రతి ఏడాది కొన్ని రోజులు తన అభిమానుల కోసం కేటాయిస్తారన్న విషయం తెలిసిందే. ఏప్రిల్ 15, 16 తేదీల్లో ఆయన తమిళనాడులోని ఓ పెద్ద కల్యాణమండపంలో మీటింగ్ పెట్టారు. రాష్ట్రంలోని 70 ప్రాంతాల నుంచి వచ్చిన 4వేల మంది అభిమానులతో మాట్లాడారు. ప్రస్తుతం ఈ మీటింగ్‌కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి.సూర్య గతేడాది ఫ్యాన్స్ మీట్‌లో ఓ ఆసక్తికర విషయం చెప్పారు. ఇకపై సంవత్సరంలో రెండు సినిమాలు కచ్చితంగా చేస్తానని మాట ఇచ్చారు. తాజాగా జరిగిన మీటింగ్‌లో దీని గురించి చర్చించారు. అభిమానుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. వారితో సరదాగా ఫొటోలు దిగారు. తన అప్‌కమింగ్ సినిమా 'రెట్రో' గురించి వారితో పంచుకున్నారు.సూర్యకు 'కంగువా' చేదు అనుభవాన్ని మిగిల్చింది. దీంతో ఇప్పుడు అభిమానుల ఆశలన్నీ 'రెట్రో'పైనే ఉన్నాయి. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో సూర్య నటిస్తున్న రొమాంటిక్ యాక్షన్ ఫిల్మ్ ఇది. పూజా హెగ్డే కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ మూవీ మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా సెన్సార్ కూడా పూర్తి చేసుకుంది. సీబీఎఫ్‌సీ ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్‌ను ఇచ్చింది. మొత్తం 2 గంటలా 48 నిమిషాల రన్‌టైమ్‌తో 'రెట్రో' రానుంది.

# బరిలో దిగేది అప్పుడే!



కథానాయకుడు చిరంజీవి . దర్శకుడు అనిల్ రావిపూడికలయికలో ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ సినిమా ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. దీనికోసం మే మూడో వారం నుంచి చిరు రంగంలోకి దిగనున్నారని సమాచారం. ఈ తొలి షెడ్యూల్ హైదరాబాద్‌లోనే మొదలు కానున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లుగా ఇప్పటికే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసింది చిత్రబృందం. వినోద ప్రధానంగా సాగే ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవికి జోడీగా ఇద్దరు నాయికలు కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఒక సీనియర్ భామతో పాటు ఓ యువ నాయికను రంగంలోకి దించే అవకాశముంది. ఇక మరోవైపు ఈ సినిమాలో చిరుతో పాటు వెంకటేశ్ తెర పంచుకోనుండటం దాదాపు ఖాయమైనట్లు తెలిసింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందించనుండగా.. సమీర్ రెడ్డి ఛాయా గ్రాహకుడిగా వ్యవహరించనున్నారు.